



# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 29-09-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 16 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## గ్రామాల్లో మళ్లీ సహకార వ్యవస్థ బలోపేతం కావాలి

### మహిళల సుస్థిర ఆర్థికాభివృద్ధి కోసం ఆసరా, చేయూత

### బీఎంసీయూల నిర్వహణను పారదర్శకంగా చేపట్టాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి: గతంలో సహకార రంగంలోని డెయిరీలను స్వప్రయోజనాలకు మళ్లించారని, కొందరు సహకార డెయిరీలను తమ ప్రైవేటు సంస్థలుగా మార్చుకున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగనన్న అమూల్ పాలవెల్లువ, మత్స్యశాఖపై సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. సహకార రంగాన్ని వ్యవస్థీకృతంగా ధ్వంసం చేశారని తెలిపారు. హెరిటేజ్‌కు మేలు చేయడానికి ఏ సహకార సంస్థనూ సరిగ్గా నడవనీయని పరిస్థితులను సృష్టించారని అన్నారు. అమూల్ ప్రవేశించిన తర్వాత రాష్ట్రంలోని డెయిరీలకు తప్పక ధరలు పెంచాల్సి వచ్చిందని అన్నారు. అమూల్ వచ్చాక లీటరుకు రూ.5 నుంచి రూ.15ల వరకూ అదనపు ఆదాయం వచ్చిందని గుర్తుచేశారు. రేట్ల పరంగా ఈ పోటీని కొనసాగించడం ద్వారా పాడిరైతులకు మరింత మేలు జరుగుతుందని సీఎం జగన్ అన్నారు.

మహిళల సుస్థిర ఆర్థికాభివృద్ధికోసం ఆసరా, చేయూత లాంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తమ ఆదాయాలు పెంచుకునే మార్గంలో చాలా మంది మహిళలు పాడిపశువులను కొనుగోలు చేశారని తెలిపారు. వారికి మరింత చేయూత నివ్వడానికి బీఎంసీయూలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల పాడి వ్యాపారంలో ఇవి చాలా కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బీఎంసీయూల నిర్వహణను పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. దానివల్ల మహిళలకు మరింత మేలు జరుగుతుందని, మహిళలకు మేలు కలిగే దిశగా ఈ చర్యలను చేపడుతున్నామని సీఎం జగన్ అన్నారు. పారదర్శక సహకార వ్యవస్థ ద్వారా మహిళలకు మేలు జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో మళ్లీ సహకార వ్యవస్థబలోపేతం కావాలని అన్నారు. చిత్తూరు డెయిరీని పునరుద్ధరించాలి సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య రూపొందించిన జగనన్న పాలవెల్లువ మహిళా డెయిరీ సహకార సంఘం- కార్యదర్శికి మార్గదర్శకాలు, జగనన్న పాలవెల్లువ-శిక్షణా కరదీపిక పుస్తకాలను సీఎం జగన్ ఆవిష్కరించారు.

**మత్స్యశాఖపై సమీక్ష..**

ప్రజలకు పౌష్టికాహారం అందించడమే కాదు, స్థానిక వినియోగాన్ని పెంచడంద్వారా ఆక్వా రైతులకు మంచి ధరలు కల్పించేందుకు ఆక్వాహబ్‌లు, రిటైల్ వ్యవస్థలను తీసుకు వస్తున్నామని సీఎం జగన్ అన్నారు. ఇది జరక్కపోతే సరిగ్గా పంట చేతికి వచ్చే నాటికి దళారులు సిండికేట్ అయ్యి రేట్లు తగ్గిస్తున్నారని అన్నారు. ప్రాసెసింగ్ చేసేవాళ్లు, ఎక్స్‌పోర్ట్ చేసేవాళ్లు సిండికేట్ అవుతున్నారని పలు దఫాలుగా రైతులు ఆరోపిస్తున్నారని తెలిపారు. దీనికి


తరువాయి 2లో..

## స్వరూపానందేంద్ర స్వామికి విశ్వగురు పురస్కారం



విశాఖపట్నం: విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామికి 'విశ్వగురు వరల్డ్ రికార్డ్'సంస్థ 'ఆర్ష విద్యా వాచస్పతి విశ్వగురు పురస్కార్-2021' ప్రదానం చేసింది. స్వరూపానందేంద్ర స్వామి ఆధ్యాత్మిక సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేసినట్టు 'విశ్వగురు వరల్డ్ రికార్డ్'సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ సత్యవోలు రాంబాబు తెలిపారు.

సోమవారం విశాఖ శారదాపీఠంలో జరిగిన కార్యక్రమంలో శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామికి కూడా 'విశ్వగురు పురస్కార్- 2021' అవార్డు ప్రదానం చేసినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా తాను ముక్కుతో గీసిన నాసికా చిత్రాన్ని స్వరూపానం దేంద్ర సరస్వతి స్వామికి అందజేసి ఆశీస్సులు



పొందినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్ సంస్థ డైరెక్టర్ సత్యవోలు పూజిత, సలహాదారులు తుమ్మిడి రామ్‌కుమార్, సుందరపల్లి గోపాలకృష్ణ, బ్రహ్మశ్రీ బానాల దుర్గాప్రసాద్, తుమ్ముడి మణి తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణలకు ఆదికవి గుర్రం జాషువా

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : ఈనాటి సంఘసంస్కర్తలకు జాషువా ఆదర్శప్రాయులని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గుర్రం జాషువా 125 వ జయంతి సందర్భంగా మంగళవారం రామకృష్ణ బీచ్ లో గల ఆయన విగ్రహానికి పూలదండ వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయన బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికై విశేష కృషి చేశారన్నారు. సమకాలీన కవులలో సహన శీలిగా, శాంత మూర్తిగా ఆయన ప్రఖ్యాతిగాంచారని తెలుగు ప్రజల గుండెల్లో ఉన్న కవి అని చెప్పారు. జాషువా స్మృతి గా ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రతి యేడు చేస్తుందని తెలిపారు. ఆయన శాసన మండలి సభ్యులుగా కూడా సేవలందించారని యువత ఆయన భావాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో

తరువాయి 2లో..

## నీరు నిల్వ ఉండరాదు, బుధవారం డ్రై 'డే' పాటించాలి

### జిల్లా కలెక్టరు డా. ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : తుఫాను వర్షాల కారణంగా నీరు నిలిచి రోగాలు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. మంగళగవారం ఉదయం కలెక్టరు అధికారుల తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భముగా కలక్టరు మాట్లాడుతూ వర్షాల కారణంగా నీరు నిలిచి పోయి పలు వ్యాధులకు కారణమవుతుందని, కాబట్టి నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిని క్లోరినేషన్ గావించాలన్నారు. నీటి ట్యాంకుల ను డ్రై చేయాలని సూచించారు. బుధవారం డ్రైడే పాటించాలన్నారు. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్యాంకుల ను శుభ్ర పరచి డ్రై చేయాలని సూచించారు. నీరు నిల్వ

తరువాయి 2లో..

## ఏపీకి పర్యాటక రంగంలో 2 అవార్డులు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక రంగంలో రెండు అవార్డులను సొంతం చేసుకుందని రాష్ట్ర పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ తెలిపారు. టూరిజం ట్రావెల్ అసోసియేషన్ ఈ అవార్డులను ప్రకటించినట్లు పేర్కొన్నారు. బెస్ట్ టూరిజం పాలసీగా ఏపీ పాలసీకి అవార్డు దక్కిందని తెలిపారు. అదేవిధంగా బెస్ట్ టూరిజం ప్లేస్‌గా విశాఖపట్నం అవార్డు సొంతం చేసుకుందని పేర్కొన్నారు.



( ఫైల్ ఫోటో )




## పునరావాస కేంద్రాలను పరిశీలించిన జివిఎంసి కమిషనర్ సృజన



విశాఖపట్నం : పునరావాస కేంద్రాలను జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన మంగళవారం పరిశీలించారు. 5వ జోన్ 50వ వార్డు పరిధిలోని మాధవస్వామి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలసి సందర్శించి, అక్కడి బాధితులకు అన్ని సౌకర్యాలూ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వారి కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుని ఆదేశించారు. భోజనం, వసతి, మంచినీటి సరఫరా, మరుగుదొడ్లు సదుపాయాలు, విద్యుత్ 24గం..లు ఉండేలా చూడాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం, తాటిచెట్లపాలెంలోని ఎ.ఎస్.ఆర్. నగర్ కాలనీ పునరావాస కేంద్రాన్ని కూడా పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. అక్కడ ఉన్న వరద పునరావాస కేంద్రంలో కూడా అన్ని సదుపాయాలూ కూడా చూడమని జోనల్ కమిషనర్ కు తెలిపారు. అక్కడ తలదాచుకుంటున్న 164 మందికి మెరుగైన సేవలు అందించాలని అన్నారు. అక్కడ ఉంటున్న వారితో మాట్లాడి అందుతున్న సదుపాయాలు గూర్చి ఆరా తీశారు. గెడ్డలలోని వరద నీరు సజావుగా పారే విధంగా చూడాలని, వీదులలోని నీరు ఎక్కడా నిలివ ఉండకుండా చూడాలని, పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, అందరూ తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున కాచిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. అవసరమైన చోట రోడ్లకు మరామత్తులు చేయాలని ఇంజినీరు సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని పలుచోట్ల పడిఉన్న చెట్ల కొమ్మలను తక్షణమే తొలగించాలని, వాహనాలు రాక పోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా రహదారులను పునరుద్ధరించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఈ పర్యటనలో డి.ఇ. వర్మ, ఎ.పి.డి. పైడితల్లి, ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ, ఐదవ జోన్ల వేలంపాట ప్రకటన వాయిదా

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, మూడవ జోన్(ఆశీల్మెట్ట), ఐదవ జోన్ పరిధిలో మార్కెట్లు, కళ్యాణ మండపములు మరియు ఖాళీగా ఉన్న వాణిజ్య సముదాయాలు, రోడ్ సైడ్ మార్కెట్లుకు తేది.29-09-2021న ఉదయం 11.00 గం. లకు ఆయా జోన్లలో జరగవలసిన బహిరంగ వేలంపాట అనివార్య కారణాల వలన వాయిదా వేయడమైనదని మూడవ జోన్, ఐదవ జోన్ జోనల్ కమిషనర్లు ఒక ప్రకటనలో తెలిపారు. మరల వేలంపాట నిర్వహించు తేదీలను ప్రకటిస్తామని తెలిపారు.

## బాలిక అదృశ్యం



కంచరపాలెం : బాలిక అదృశ్యమైన ఘటన కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిథిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి కంచరపాలెం పోలీసు లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఊర్వశి కూడలి గౌరీ నగర్ ప్రాంతంలో నివాసముంటున్న బాలిక ( 16 ) నిత్యం ఒక యువకుడితో ఫోన్ లో మాట్లాడుతుంది . గమనించిన బాలిక తండ్రి దమ్ము అప్పరావు బాలికను మందలించాడు . దింతో మనస్థాపానికి గురైన బాలిక ఈనెల 25 న రాత్రి 10 గంటల సమయంలో ఇంటినుండి వెళ్లిపోయింది . దింతో బాలిక తండ్రి సమీప బందువులు , స్నేహితుల ఇళ్ల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోవటంతో మంగళవారం బాలిక తండ్రి దమ్ము అప్పరావు కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసారు . పిర్యాదు స్వీకరించిన పోలీసు లు సి.ఐ కృష్ణరావు నేతృత్వంలో హెచ్ .సి. వెంకట రమణ దర్యాప్తు చేపట్టారు .

## యువకుడి అదృశ్యం



కంచరపాలెం : యువకుడు అదృశ్యమైన ఘటన కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిథి లో చోటు చేసుకుంది. ఘటనకు సంబం దించి కంచరపాలెం పోలీసు లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . కైలాసపురం కస్తూరి నగర్ ప్రాంతానికి చెందిన చెపుల్ల మధు ( 23 ) ఈనెల 14 వ తేదిన ఉదయం తన ద్విచక్ర వహనంపై బయటకి వెళ్లిన మధు రోజులు గడిస్తున్న ఇంటికి చేరుకోకపోవడంతో యువకుడి తండ్రి అప్పరావు బందువులు , స్నేహితుల ఇళ్లలో వెతికిన ప్రయోజనం లేకపోవటంతో మంగళవారం కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసారు . పిర్యాదు స్వీకరించిన పోలీసు లు సి.ఐ కృష్ణరావు నేతృత్వంలో హెచ్ .సి.సత్యారావు దర్యాప్తు చేపట్టారు.

## ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలను ఆవిష్కరించిన ఆదిమూలపు సురేష్



విజయవాడ: తెలుగు, సంస్కృత అకాడమి, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం విజయవాడలో జరిగింది. రాష్ట్ర విద్యాశాఖమంత్రి ఆదిమూలపు సురేష్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సతీష్‌చంద్ర, అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి, సంచాలకులు వి. రామకృష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. ''ఏపీ విభజన తర్వాత తెలుగు అకాడమీ హైదరాబాద్‌లో ఉండిపోయింది. గత ప్రభుత్వం తెలుగు అకాడమీని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలుగు అకాడమీని ప్రారంభించాం. తెలుగు, సంస్కృతి అకాడమీగా మార్పు చేసి భాషాభివృద్ధికి కృషి చేస్తున్నాం. అకాడమీ ఏర్పాటు తర్వాత మొదటి సారిగా ఇంటర్ పాఠ్యపుస్తకాలని రూపొందించి ముద్రించడం అకాడమీ ఘనవిజయం'' అన్నారు. ''తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలలో ఇపుడు ముద్రణ జరిగింది. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరానికి సంబంధించి 54 పుస్తకాలని ముద్రించాం.

పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకి తెలుగు అకాడమీ పుస్తకాలు ఉపయోగపడతాయి. డీఎస్సీ లాంటి పోటీ పరీక్షలకి అనుగుణంగా పుస్తకాలు ముద్రించాం. డిగ్రీ, అనువాద పుస్తకాలు, ప్రాచీన, ఆధునిక పుస్తకాల ముద్రణకి తెలుగు, సంస్కృత అకాడమీ చర్యలు తీసుకోవాలి. తెలంగాణా నుంచి ఏపీకి రావాల్సిన తెలుగు అకాడమీ నిధులు, ఉద్యోగుల విషయమై సుప్రీం తీర్పుకి అనుగుణంగా ముందుకు వెళ్తాం. తిరుపతి కేంద్రంగా తెలుగు, సంస్కృతి అకాడమీ నడుస్తోంది. అన్ని సమస్యలు పరిష్కరించి తెలుగు, సంస్కృత అకాడమీని బలోపేతం చేస్తాం'' అన్నారు.

## తుపాన్ బాధితులకు అందుబాటులో ఉండాలి



మాధవధార : తుపాన్ ప్రబావిత ప్రాంతల్లో బాదితులకు జీవీఎంసీ, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన అన్నారు. ఈ మేరకు గులాబ్ తుఫాన్ నేపథ్యంలో జివిఎంసి 50 వ వార్డు పరిధి మాధవధార ప్రాంతం మాధవస్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంగళవారం ఆమే సందర్శించారు. అక్కడి బాధితులకు అన్ని సౌకర్యాలూ అందుతున్నాయా లేదా అని నేరుగా అడిగి తెలుసుకున్నారు . అలాగే వైద్యం అవసరమైతే తక్షణమే వారి కోసం శిబిరాలను లేర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు కి ఆదేశించారు. భోజనం, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం 24గంటలూ ఉండేలా చూడాలని కార్పొరేటర్ వావిలాపల్లి ప్రసాద్ కు ఆమె సూచించారు. అనంతరం తాటిచెట్లపాలెం ఏఎస్సార్ నగర్ లోని మురికివాడల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. వరద ముంపు తగ్గేంత వరకు అవసరమైన పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట డీఈ వర్మ, జోన్ - 5 సహాయక వైద్యధికారిఏ. రాజేష్, ఏపీడీ పైడితల్లి, ఇతర సిబ్బంది ఉన్నారు.




## 30న శ్రీకాకుళంలో జాబ్ మేళా

**- జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు**

శ్రీకాకుళం : శ్రీకాకుళం పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ ఐ.టి.ఐ నందు ఈ నెల 30న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి జి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. నిరుద్యోగ యువతీ యువకులుఈ జాబ్ మేళా కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నం జిల్లా దువ్వాడలోని సినర్జిస్ కాస్టింగ్ లిమిటెడ్ నందు ఆపరేటర్ ట్రైనీ, ట్రైనీ, జూనియర్ ట్రైనీ పోస్టులు 200 వరకు ఉన్నాయని, అలాగే రాజమండ్రి ఎలైట్ ఎపిబిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 15 పోస్టులున్నట్లు ఆయన చెప్పారు. సినర్జిస్ కాస్టింగ్ లిమిటెడ్ నందు ఆపరేటర్ ట్రైనీ పోస్టునకు మెకానికల్, ఎలక్ట్రికల్, మెటలర్జీ నందు డిప్లొమా కలిగి 20 నుండి 35 ఏళ్ల వయస్సు గలవారు ఇందుకు అర్హులని, రూ.10వేలు జీతం ఉంటుందని చెప్పారు. ట్రైనీ పోస్టులకు ఫిట్టర్, టర్నర్, మేషినిస్ట్, సిఎన్సి, డిఎం, ఫౌండరీమాన్, వెల్డర్, పెయింటర్ నందు ఐటిఐ చేసి 20 నుండి 35 ఏళ్ల వయస్సు గలవారు అర్హులని, వీరికి రూ.9 వేలు జీతం ఇవ్వబడుతుందని అన్నారు. జూనియర్ ట్రైనీ పోస్టులకు ఎస్.ఎస్.సి, ఇంటర్ విద్యార్థులు అర్హులని, వయస్సు 20 నుండి 35 ఏళ్లు లోపు ఉండాలన్నారు. వీరికి రూ.8వేలు జీతం ఉంటుందని ఆయన తెలిపారు. రాజమండ్రిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు డిగ్రీ పూర్తిచేసిన పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని, స్మార్ట్ ఫోన్, బైక్ తప్పనిసరిగా కలిగి ఉండి, 18 నుండి 30 ఏళ్ల లోపు వయస్సు ఉండాలని చెప్పారు. వీరికి నెలకు రూ.13 వేలు జీతం ఇవ్వబడుతుందని వివరించారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 30న ఉదయం 10.00గం.లకు గవర్నమెంట్ ఐ.టి.ఐ, హాస్పిటల్ జంక్షన్, శ్రీకాకుళం వద్దకు చేరుకోవాలని అన్నారు. హాజరగు అభ్యర్థులు తమతో పాటు తమ బయోడేటా, ఆధార్ కార్డ్, నాలుగు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు , విద్యార్హత సర్టిఫికేట్లు తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## నేడు పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ చేయండి

***- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన***



విశాఖపట్నం : ''గులాబ్'' తుఫాన్ వలన జివిఎంసి పరిధిలో కాలువలు, గెడ్డలలో, రోడ్లపైన పూడిక పోయిన వ్యర్థాలు, మట్టిని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాటిని తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం జివిఎంసి ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు, వార్డు ప్రత్యేకాదికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉన్నతాధికారులతో పాటు జోనల్ కమిషనర్లు, వార్డు ప్రత్యేకాధికారులు, శానిటరీ సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు అందరూ ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొనాలని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలు, ఎన్.జి.ఓస్, ఆర్.పి.లు, రెసిడిన్షియల్ వెల్ఫేర్ అసోషియేషన్లు, మహిళా సంఘాలు, మీడియా ప్రతినిధులు అందరినీ కలుపుకొని ఈ శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వార్డులలో ఉన్న కాలువలు, గెడ్డలను, రోడ్లను శుభ్రం చేసి వ్యర్థాలను వెనువెంటనే డంపింగు యార్డుకు తరలించాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రైవేట్ ఖాళీ స్థలాలలో ఉన్న వ్యర్థాలను వారిచే తొలగించాలని, వారు తొలగించని యెడల మనమే తొలగించి వారి వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని ఆదేశించారు. అదనపు కమిషనర్-III, ఇంజినీరింగు విభాగం, పట్టణ ప్రణాళికా విభాగం, యుసిడి విభాగం, ప్రజారోగ్య విభాగం అందరూ కలసి ఒక ప్రత్యేక బాధ్యతగా తీసుకొని శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొనాలని, పెద్ద పెద్ద కాలువలలో ఉన్న వ్యర్థాలను ఇంజినీరింగు విభాగం వారు ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్తను తొలగించాలని, అక్టోబర్, 3వ తేదీ నుండి వారం రోజులు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ఉంటుందని, దానికి అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. మలేరియా సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి డాబా పైన, పూలకుండీలలో, ప్లాస్టిక్ బాటల్స్ లలో, బయటవున్న నీటి తొట్టిలలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి ఇంటి చుట్టు ప్రక్కల పొడిగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. రోడ్లకు ఇరువైపుల నీరు నిల్వ లేకుండా చూడాలని, వర్షపు నీరు నిల్వ ఉంటే నీటిని తోడేయాలని, వర్షపు ప్రభావం వలన సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉన్నందున ప్రజారోగ్యపు విభాగం వారు దృష్టి సారించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎక్కడికక్కడ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి ఇంటింటికి కార్యదర్శులు, వాలంటీర్లు వెళ్లి ప్రజల ఆరోగ్య వివరాలు నమోదు చేయాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ప్రజలకు తెలియజేయాలని, అధికారులు ముంపు ప్రాంతాలలోపర్యటించి ప్రజల అవసరాలను తెలుసుకోవాలని, పునరావాస కేంద్రాలలో ఉన్న వారికి అవసరమయ్యే వసతులు కల్పించాలని, ముంపు ప్రాంతాలలోని నీటిని పూర్తిగా పోయే విధంగా చూచి, ఆ ప్రాంతంలో పేరుకు పోయిన మట్టి, వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. గాలికి విరిగిన చెట్ల కొమ్మలను యుద్ధ ప్రాతిపదికన తొలగించి వెంటనే డంపింగు యార్డుకు తరలించాలని ఆదేశించారు.

**మొదటి పేజీ తరువాయి**

## గ్రామాల్లో మళ్లీ సహకార వ్యవస్థ బలోపేతం కావాలి

పరిష్కారంగా ప్రీప్రాసెసింగ్, ప్రాసెసింగ్, రిటైల్‌రంగాల్లోకి ప్రభుత్వం అడుగుపెడుతోందని పేర్కొన్నారు. పౌష్టికాహారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే కాదు, మత్స్య ఉత్పత్తులకు స్థానిక వినియోగాన్ని పెంచడం ద్వారా ఆక్వా రైతులకు మంచి ధరలు కల్పించాలన్నదే లక్ష్యమని తెలిపారు. ఎగుమతులకు అవకాశం ఉన్న మత్స్య ఉత్పత్తుల పెంపకంపై అవగాహన, ప్రచారం, శిక్షణ కల్పించాలని తెలిపారు. రైతులను ఆదిశగా ప్రోత్సహించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఆక్వా రైతులకు మేలు చేసేందుకు ఫీడ్, సీడ్‌లో నాణ్యత కోసం, రైతుల్ని దోచుకునే విధానాలను అడ్డుకోవడం కోసం కొత్తగా చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

**ఆక్వారంగ సబ్సిడీలు- రైతులకు మేలు**

ఆక్వారంగానికి ఇచ్చే సబ్సిడీలు రైతులకు నేరుగా అందేలా చూడాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఆక్వా రైతులకు మరింత మేలు చేయడానికి తగిన ఆలోచనలు చేయాలని అధికారులకు తెలిపారు. ఆక్వా హబ్‌ల్లో భవిష్యత్తులో చిన్న సైజు రెస్టారెంట్ కూడా పెట్టే ఆలోచన చేయాలని అన్నారు. ఫిష్ ఆంధ్రా లోగోను సీఎం వైఎస్ జగన్ విడుదల చేశారు. ఆక్వాహబ్‌లు, అనుబంధిత రిటైల్ దుకాణాల ద్వారా దాదాపు 40వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.

జనవరి 26 నాటికి దాదాపు 75-80 హబ్‌లను, 14వేల రిటైల్ అవుట్‌లెట్లు అందుబాటులోకి వస్తాయని, వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ప్రి ప్రాసెసింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను సిద్ధం చేస్తామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. 10 ప్రాసెసింగ్‌ప్లాంట్లు, 23 ప్రి ప్రాసెసింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనివల్ల మార్కెట్లో సిండికేట్‌కు చెక్ పెట్టగలుగుతామని, రైతులకు మంచి ధరలు వస్తాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.

ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనుల ప్రగతిని వివరించిన అధికారులు

నాలుగు ఫిషింగ్ హార్బర్లలో పనులు మొదలయ్యాని అధికారులు సీఎం జగన్‌కు వెల్లడించారు. జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడల్లో తొలివిడతగా ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జూన్-జులై నాటికి ఈ నాలుగు ప్రారంభానికి సిద్ధం చేస్తామని సీఎం జగన్‌కు అధికారులు తెలిపారు. మిగిలిన 5 ఫిషింగ్ హార్బర్ల పనులు ఈ డిసెంబర్‌లో ప్రారంభించి 18 నెలల్లో పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటామని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. ఈ సమీక్షా సమావేశానికి పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, పశుసంవర్ధకశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ఏపీ మారిటైం బోర్డు సీఈఓ కె మురళీధరన్, ఏపీడీడీసీఎఫ్ ఎండీ ఎ బాబు, మత్స్యశాఖ కమిషనర్ కె కన్నబాబు, ఆర్థికశాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర కుమార్, అమూల్ ప్రతినిధులు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నీరు నిల్వ ఉండరాదు, బుధవారం డ్రై 'డే' పాటించాలి

ఉంటే దోమలు బ్రీడింగ్ జరుగుతుంది కాబట్టి నిలువ నీటిని తప్పని సరిగా పారబోయించాలన్నారు. పల్లపు ప్రాంతాల లో మట్టి, రాళ్ళతో నింపాలన్నారు. పంచాయితీ సిబ్బంది, ఆశా , ఎ.ఎన్.ఎమ్. లు, గ్రామ సెక్రటేరియట్ సిబ్బంది,, వాలంటీర్లు, పోలీస్ లు, ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర వ్యాదులు ప్రబలకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా క్లోరినేషన్ చేసిన శుభ్రమైన నీటిని ట్యాంకర్ల తో సరఫరా చేయాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. కోవిడ్ వ్యాక్సినేషన్ కొనసాగించాలన్నారు. జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) పి.అరుణ్ బాబు, జి.వి.ఎం .సి. కమిషనర్ జి.సృజన, జిల్లా వైద్యాధికారి డా. సూర్యనారాయణ, సి.ఇ.ఓ జిల్లా పరిషత్ నాగార్జున సాగర్, డి.పి. ఒ కృష్ణకుమారి, ఎస్.ఇ, పంచాయితీరాజ్ రవీంద్ర, డ్వామా పిడి సంధీప్ తదితర అధికారులు టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## సంస్కరణలకు ఆదికవి గుర్రం జాషువా



తెలుగు అధికార భాష అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ నగర మేయర్ జి హరి వెంకట కుమారి, వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జున రావు జాయంట్ కలెక్టర్ అరుణ్ బాబు సాంస్కృతిక శాఖ అధ్యక్షులు వంగవీటి ఉష సాహిత్య అకాడమీ అధ్యక్షులు పి. శ్రీ లక్ష్మి డి ఆర్ వో శ్రీనివాసమూర్తి ఆర్డిఓ పెంచల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





# అరకులోయలో గులాబ్ తుఫాన్ ప్రభావం





అరకులోయ : మండలంలోని బొండం పంచాయితీ పరిధిలో గల గ్రామాల్లో నివాస గృహాలు పంట పొలాలు నేలమట్ట మయ్యాయి. కురిసిన భారీ వర్షం రైతులకు చెప్ప లేనంత కంట తడి ఏర్పడింది.

ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని మనమే నష్టపరిహారం చెల్లించాలని రైతులు వాపోతున్నారు.

# పరవాడ ఎంపీపీ జడ్పీటీసీకి అభినందనలు వెల్లువ



పరవాడ : పరవాడ నూతన ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్ ను మరియు పరవాడ నూతన జడ్పిటిసి పియస్ రాజును మంగళవారం పరవాడ మండల కార్యదర్శిల బృందం పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ పరిచారు. అనంతరము దుశాలు వాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా పరవాడ పంచాయితీ కార్య దర్శిల సంఘం ప్రెసిడెంట్ యస్ ప్రసన్న కుమార్ మాట్లడుతూ ఎంపిపి హెూదాలో పైలవెంకట పద్మలక్ష్మి శ్రీనువాస్ మరియు జడ్పిటిసి హెూదాలో పియస్ రాజు పరవాడ మండలాన్ని మరింత



అభివృద్ధి వైపు నడిపిం చాలానీ, రానున్న రోజుల్లో మీరు ఏంచుకున్న రాజకీయ రంగంలో మరిన్నీ ఉన్నత పథవులు పొందాలి అని అకాక్షించారు. ఈ కార్య క్రమంలో పి.బోనంగి కార్యదర్శి యమ్ సుభాష్, బొద్దపు వానిపాలెం కార్యదర్శి మల్లి ఖార్జున రావు, చీపురుపల్లి కార్యదర్శి మురళీధర్ పట్నాయక్ ,గొర్లివానిపాలెం కార్యదర్శి త్రినాధ్ ,నాయుడుపాలెం కార్యదర్శి కూంద్రపు రమేష్, పరవాడ కార్యదర్శి అచ్యుతరావు, ముత్యాలమ్మ పాలెం కార్యదర్శి సోమునాయుడు,రావాడ కార్యదర్శి లక్ష్మణ్ రావు, తాణాం కార్యదర్శి వర లక్ష్మి, పరవాడ బిల్ కలెక్టర్ అప్పారావు తదితర్లు పాల్గోన్నారు.

# ఘనంగా కీ.శే.స్వర్గీయ పుర్రె శ్రీనివాస్ వర్ధంతి



ములగాడ : సంఘ సేవకులు,మానవతావాది,ఆదర్శప్రాయులు తెదేపా సీనియర్ నాయకులు కీ. శే. స్వర్గీయ పుర్రె శ్రీనివాస్ యాదవ్ గారి వర్ధంతిని సోదరుడు 59వ వార్డ్ వైకాపా అధ్యక్షులు పుర్రె సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ జ్ఞాపకార్థం గాజువాక కణితి రోడ్ లోగల సంజీవిని బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మనమిచ్చే రక్తం ముగ్గురి ప్రాణాలు కాపాడుతుందని మన అవసరానికి,మన శ్రేయోభిలాషులు ,ఆత్మీయులు అవసరానికి కూడా రక్తం ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రక్త దాతలను అభినందిస్తూ వారికి బ్లడ్ డోనర్ సర్టిఫికేట్ లను ప్రదానం చేశారు. వార్డ్ వైకాపా ఇన్చార్జ్ రేవల్ల సత్యనారాయణ మాట్లాడుతూ నేటికి పుర్రె శ్రీనివాస్ మనల్ని విడిచి 5 ఏళ్ళు అవుతున్నా అతని జ్ఞాపకాలు మన చుట్టూ తిరుగుతున్నాయని, మానవతా విలువలున్న మంచి మనిషి అని మాట్లాడారు. ప్రజా సేవకు పరితపించే వ్యక్తి ,ఆదర్శ ప్రాయులు స్వర్గీయ శ్రీనివాస్ యాదవ్ని పలువురు నాయకులు కొని యాడారు. ఈ కార్యక్రమంలో సంజీవిని బ్లడ్ బ్యాంక్ వినోద్, వెస్ట్ స్టూడెంట్ వింగ్ సంపత్ ,ఖాన్, రాజు,ధర్మిరెడ్డి శ్రీను, ఎడ్ల సత్య నారాయణ,జిలాని అప్పలరాజు, రమణ, కిషోర్ శ్రీను, మల్లేష్ రక్త దాతలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అండగా అరకు ఎంపీ భర్త

కొయ్యూరు : డెంగ్యూతో బాధపడుతూ తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరంలోని విజయబాబు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కొయ్యూరు మండలం చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్ల ప్రసాద్‌ను అరకు ఎంపీ, భర్త నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ బల్ల ప్రసాద్‌కి మనోధైర్యం తెలిపి ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం డాక్టర్ విజయ్‌బాబును కలిసి బల్లప్రసాద్ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన వైద్యం అందించాలని శివప్రసాద్ కోరారు.



కార్యకర్తతో మాట్లాడుతున్న అరకు ఎంపీ భర్త

# వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లు



కూలిన తాటాకు ఇల్లు

గొలుగొండ : గత రెండు రోజులుగా గులాబ్ తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు కొత్తమల్లంపేట గ్రామంలో రెండు ఇళ్లు దెబ్బతిన్నాయి. పోలిరెడ్డి సన్నిమ్మ తాటి ఆకు ఇళ్లు పూర్తిగా దెబ్బతిని కూలిపోయింది. రొంగల వరహాలబాబు పెంకుటిల్లు దెబ్బతిని శిథిల మైంది. అధికారులు తక్షణమే స్పందించి సహాయం అందించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన మిడతాన రాంబాబు పొలం వర్షం కారణంగా పూర్తిగా దెబ్బతిని ఇసుక మేటతో కప్పేసి పంట పూర్తిగా నష్ట పోయినట్టు భాధిత రైతు ఆవేదన వ్యవసాయ అధికారులు పరిశీలించి ఆదు కోవాలని రైతు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆధునిక నవయుగ కవి గుర్రం జాషువా

## - ఘనంగా మహాకవి గుర్రం జాషువా 126వ జయంతి



గాజువాక : బిసి రోడ్ క్యాంపస్ 2 వద్ద మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా గారి 126 జయంతి కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వై ఎస్ ఆర్ సి పి ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని మహాకవి గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక కవి, నవయుగ కవి, చక్రవర్తి కవితా విశారద బిరుదాంకితుడు జాషువా అని ఆయన రచనల్లో సామాజిక స్పృహ ఉండే ఈ సమాజాన్ని తన కవితల ద్వారా మేలుకొలిపాడని, గబ్బిలము, ఫిరదౌసి గిజిగాడు, క్రీస్తు చరిత్ర, సత్య హరిచంద్ర అను అనేకమైన కావ్యాలు రాసి మహాపండితుడు గా పేరు గాంచాడని అన్నారు.

అటువంటి మహాకవిని జ్ఞాపకం చేసుకొని ఈ సమాజానికి మనం కూడా ఎంతో కొంత మేలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మార్టుపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, దేవపల్లి సంపూర్ణ, కల్పన, గొం దేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) భోగాది సన్యాసిరావు, పాము రామ శాస్త్రి, పల్లా పెంటారావు, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్, చిత్రాడ వెంకటరమణ, బొడ్డ, గోవింద్, మంత్రి మంజుల, ఉమా, పి ఆదిలక్ష్మి, రామలక్ష్మి, సరోజిని, గంట్యాడ కుమార్, ధర్మపురి చక్రి, ప్రభాకర్, వారధి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# రైవాడ జలాశయానికి పోటెత్తిన వరద నీరు

## - తుఫాన్ ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు జలమయం
## - వరి, అరటి, చెరుకు పంటలకు తీవ్ర నష్టం
## - రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేసే అవకాశం



దేవరాపల్లి : గులాబ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రైవాడ జలాశయానికి వరద నీరు పోటెత్తుతుంది. దీంతో పాటు లో తట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి.ఈదురు గాలులతో పాటు వర్షాలు కురవడంతో వరి చెరకు అరటి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పంటలు చేతికి అంది వస్తున్న సమయంలో నష్టం జరగడం పట్ల తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. సుమారు 60 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా రైవాడ జలాశయం అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు కాగా మంగళవారం సాయంత్రానికి 112. 50 మీటర్ల చేరింది. ప్రస్తుతం జలాశయంలోకి 3143 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు.113.50 మీటర్లులకు నీటిమట్టం చేరితే శారదానది దిగువకు నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

ప్రస్తుతం జీవీఎంసీకి తాగునీటి అవసరాల నిమిత్తం 50 క్యూసెక్కుల నీటిని యధాతథంగా విడుదల చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# వైయస్ఆర్ భీమా అందజేత



భీమునిపట్నం : సహజంగా మరణించిన భీమవారపు తాతాజీ కి వై.యస్.ఆర్ భీమా పథకం కింద మట్టి ఖర్చులు నిమి త్తము పది వేలు అతని భార్యకు అందజేశారు. మిగతా 90,000 వారి భార్యా అకౌంట్ లో పడతాయి అన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో భీమిలి వై.యస్. ఆర్.సి.పి. 3వార్డ్ నాయకులు ఎర్నింటి అచ్చిబాబు,బోనీ సంజీవరావు, ఎర్నింటి అప్పారావు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, సంకురుబోతు రమేష్, అప్పి కొండ వీధి సచివాలయ సిబ్బంది అడ్మిన్ డి.కృష్ణవేణి,వెల్ఫేర్ జీ. విజ్ఞేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో జ్వరాలు రాకుండా చర్యలు చేపట్టాలి

## జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు

విశాఖపట్నం : తుఫాన్ అనంతరం గ్రామాలలో కీటక జనిత వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశిం చారు. మంగళవారం ఆయన పెందుర్తి, సబ్బవరం మండ లాల్లో పర్యటించి అధికారులకు సూచన లిచ్చారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పునరావాసం మొదలైన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. పెందుర్తి మండలం రాంపురం, సబ్బవరం మండలం మొగలిపురం గ్రామాల్లో





నిర్వహిస్తున్న వైద్యశిబిరాలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను, ఇబ్బందులను తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, అనారోగ్యాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో క్లోరినేషన్ చేయాలని, పరిశుభ్రమైన త్రాగు నీటిని అందించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న నీటిని మోటార్ల ద్వారా తోడించే పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సూర్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి, పెందుర్తి, సబ్బవరం తాసిల్దార్లు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పురాతత్వాన్ని తవ్వితీద్దాం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు,కొండవాలు ప్రాంతాల్లో పర్యటించిన కె.కె రాజు



కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త & నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 55వ వార్డు దర్మానగర్, జాషువానగర్ లో పర్యటించారు. గులాబ్ తుఫాన్ బీభత్సం కారణంగా కూలిపోయిన ఇల్లు, వాలిపోయిన విద్యుత్ స్తంభాలను పరిసీలించారు..జోనల్ కమిషనర్,తహసీల్దార్ లతో మాట్లాడి ఆ కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని కోరారు.. కూలిపోయిన ఇళ్లకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందిస్తామని,వారికి ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి BLC స్కీం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వాలిపోయిన విద్యుత్ స్తంభాలను,తెగిపోయిన విద్యుత్ తీగలను తొలగించి, త్వరితగతిన మరమ్మత్తులు చేయాలని, ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని Ap epdcl SE,EE,AE లను కోరారు.. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ఇబ్బంది కలిగినా అధికారులకు, మా కార్యాలయానికి కూడా తెలియజేయాలని 24 గంటలు మేమంతా మీకు అందుబాటులో ఉంటామని ఎవరు అభద్రతా భావానికి లోనుకావద్దని,మేమంతా మీకు అండగా ఉంటామని కె కె రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, వార్డు కార్పొరేటర్ శశికళ, వైఎస్సార్సీపీ నాయకులు పైడి రత్నాకర్, యర్రంశెట్టి శ్రీనివాస్,కృప,చిన్న,నంబాల రాజేష్, సొండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజు తుఫాన్ బాధితులకు అండగా కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు





కంచరపాలెం : విశాఖ పార్లమెంటు జిల్లా భాజపా నేత 48 వ వార్డు కార్పొరేటర్ జివిఎంసి ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు 3వ రోజు గులాబ్ తుఫాన్ బాధితులకు అండగా నిలుస్తూ ఇంద్ర నగర్ 3, జై భారత్ నగర్ మొదలగు గ్రామాలలో పర్యటించి తీవ్ర తుఫానుకు కొండచరియలు విరిగి పడిన ఇంటి గోడలు కూలిపోయిన వారి వద్దకు వర్షంతోనే వెళ్లి వారికి అండగా నిలుస్తూ కరెంటు సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తూ పలు సహాయక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. గంకల అప్పారావు మాట్లాడుతూ 48 వ వార్డు కొండవాలు ప్రాంతంలో గులాబ్ తుఫాన్ తీవ్రతకు అనేకచోట్ల కొండచరియలు జారిపడి నివాసాలపై పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కొండవాలు ప్రాంతాలని ప్రత్యేకంగా గుర్తించి కొండ చరియలు విరిగి పడకుండా ప్రహరీ గోడలను నిర్మించాలని కోరుతూ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని ప్రజలు ఎవరూ అధైర్య పడవద్దని తెలియజేయడం జరిగింది.

## కవి సమయం

### పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్లు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు

కవిత రచన:
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : అష్టమి సా.4.36; ఆరుద్ర రా.8.58; వర్జ్యము లేదు. | బుధవారం 29-09-2021

**మేషం** :మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



భారత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకునేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవించాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

## సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

### పనులు లేక ఇబ్బంది పడుతున్న

# పేద ప్రజానీకానికి అన్నదానం



గాజువాక : పెడగంట్యాడ 76వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ దొడ్డి రమణ ఆధ్వర్యంలో గత రెండు రోజులు గా అకాల వర్షాల వలన వంటలు చేసుకునే వీలు లేక ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ , బర్మా కాలనీ , రిక్షా కాలనీ లలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని తన చేతుల మీదగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ వలన పనులు లేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజానీకానికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం అని అన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన దొడ్డి రమణ ను అభినందించారు. వార్డు అంతటా అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగది సన్యాసిరావు, ఏపీ. ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ 69 వార్డు ఇంచార్జ్ వెంకట రమణ, 68వ వార్డు వైసిపి ఇంచార్జ్, బ్రహ్మానంద రెడ్డి, బాలాజీ, రామారావు పత్రి దేవి, ఈశ్వరరావు, ప్రసాద్, నడుపురు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ముంపు ప్రాంతాలను పర్యటించిన

## పెందుర్తి నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జి అజయరాజ్



సబ్బవరం : మన గౌరవ శాసన సభ్యులు అదీప్‌రాజ్ ఆదేశాల మేరకు సబ్బవరం మండల పరిధిలో గులాబ్ తుఫాన్ దెబ్బకు అతలాకుతలం అయిన ప్రాంతాలలో మంగళవారం పర్యటించిన పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జి అన్నంరెడ్డి అజయ్ రాజ్ గొట్టివాడ పంచాయతీ లో బొండవానిపాలెం వద్ద మెయిన్ రోడ్ పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు కు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా తక్షణంగా మరమ్మతు చేయాలని ఆదేశించారు. బాటాజంగాలపాలెం లో నీట మునిగిన ఇళ్లను, పొలాలను పరిశీలించారు. అక్కడ పౌల్ట్రీ ఫార్మ్ లో సుమారు 4000 కోడి పిల్లలు చనిపోయిన విషయాన్ని తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన నష్టపరిహారాన్ని త్వరలో అందజేయాలని తెలిపారు. అసకపల్లి పంచాయితీ లో రైవాడ కెనాల్ దెబ్బతిని నీట మునిగిన ఇళ్లను పరిశీలించి బాధి తులకు సహాయం చేస్తానని భరోసా నిచ్చారు. ఇరువాడ పంచాయతీ లో గణపతి నగర్ యందు కాలువ దెబ్బ తిన్న ప్రాంతాన్ని సందర్శించారు. ఎన్‌హెచ్ - 16 పై ఒవర్ ప్రక్కన కాలువ దెబ్బతిని వరి పంట మునిగి పూర్తిగా నాశనం అయిన పిమ్మట సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్య క్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తుంపాల అప్పారావు, ఎంపీపీ బోకం రామునాయిడు, కోటాన రాము, సబ్బవరపు నారాయణ మూర్తి, గొట్టివాడ సర్పంచ్ సాలపు మీన, సాలపు వెంకటేశ్వర రావు, విరోతి రామారావు, వనం అట్చింనాయిడు, ఇరువాడ సర్పంచ్ కనకరాజు, అమృతపురం సర్పంచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు..

### భారీ వర్షాలకు ఇబ్బందులకు గురవుతున్న ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పర్యటించిన

## జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు

విశాఖపట్నం : గులాబ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఇబ్బదులకు గురవుతున్న ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు మంగళవారం వార్డులో పర్యటించారు.చలువ తోట, తారకరామ కాలనీ,యెల్లపువారి వీధి,నంది వీధి,నేరెళ్ల కోనేరు తదితర ప్రాంతాలలో పర్యటించి వార్డ్ ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది కి సూచించారు.ఈ సందర్భంగా నాగరాజు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని,ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. కందుల నాగరాజు వెంట సచివాలయ అడ్మిన్ శ్యామలరావు, నారాయణ రావు, రాజేశ్,కృష్ణ ప్రసాద్,అరుణ, శ్రీలక్ష్మి,లిఖిత మరియు వాలంటీర్ అన్వర్,హరీష్ మరియు డాల్ఫిన్ శంకర్, మల్లేష్, వరలక్ష్మి,ఉమ, విజయ, కుమారి,దుర్గ, పీ ఏ దేవి ప్రసాద్ తధితరులు పాల్గొన్నారు.

తుఫాన్ సమయంలో వర్షంలో తడుచుకుంటూ తమ బాగోగుల చూడడటానికి చూడటానికి నాగరాజు పనితీరుపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

### గెడ్డవాగులో గల్లంత్తైన బాలుడు కోసం

# రంగం లోకి దిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్



గాజువాక: స్టీల్ ప్లాంట్ కణితి గెడ్డ వాగులో ఆదివారం చేపలు పట్టేందుకు వెళ్ళిన వంశీరెడ్డి(16) గల్లంతైన విషయం తెలిసిందే. ఈవిషయం తెలుసుకున్న నానమ్మ తాతయ్యలు స్టీల్ పోలీసులకు ఫిర్యాదుచేసారు. దీంతో సోమవారం రాత్రి వరకు పోలీసులు వాగులో గాలించారు. ఫలితం లేకపోవడంతో ఎన్ డిఆర్ ఎఫ్ సమాచారమిచ్చారు.

కణితి గెడ్డ వాగు నుంచి గంగవరం పోర్టు వరకు వెళ్ళే వాగు మొత్తం గాలించిన బాలుడు జాడ దొరకలేదు. చీకటి పడుతుండడంతో వారి ప్రయత్నాలను నిలిపివేసారు. బాలుడి అచూకి కోసం గాలింపు మళ్ళి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్



భీమునిపట్నం : స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కరెంట్,తాగు నీరు, కాలువలు సమస్యలు పరిష్కారంకోసం టోల్ ఫ్రీ నెంబర్:08933229535 ఏర్పాటు చేశామని ఈ టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు వర్కింగ్ లో ఉండాలి అని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు.దీనిని భీమిలి జీవీఎంసీ1,2,3,4,వార్డ్ ల ప్రజలు వినియోగించు కోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమాలలో అధికారులు వై సి పి నాయుకులు పాల్గొన్నారు.

### ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనువాస్ కు

# ఎంపీ సత్యవతమ్మ ఘన సత్కారం



పరవాడ : పరవాడ ఎంపిపి పైలవెంకటపద్మ లక్ష్మి శ్రీనువాస్ కు అనకాపల్లి ఎంపి బీశెట్టి సత్యవతిమ్మ చేతులు మీదగా ఘనంగా సత్క రించారు. మంగళవారం పరవాడ ఎంపిపి పైల వెంకట పద్మలక్ష్మి శ్రీను వాస్ మరియు పరవాడ జడ్పిటిసి పియస్ రాజు కలిసి అనకాపల్లి ఎంపి బి.సత్య వతిమ్మను మర్యాద పూర్వ కంగా కలిశారు. అనంతరము...

అమె పరవాడ ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనువాస్ ను దుశ్శాలు వాతో సత్కరించారు. ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీను వాస్ కు పరవాడజడ్పిటిసి పియస్ రాజుకు ఎంపి బి.సత్యవతిమ్మ శుభాకాంక్షలు తెలియ పరిచారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలాని అకాక్షించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రదానకార్యదర్శి చుక్క రాము నాయుడు,పెందుర్తి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పైల జూనియర్ అప్పలనాయుడు, చీపురుపల్లి ఎంపీటీసీ సభ్యులు బూస అప్పల రాజు, చీపురుపల్లి వైసీపీ కన్వీనర్ కూండ్రపు తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి కుప్పకూలిపోయిన సులాభ్ కాంప్లెక్స్ రిటైనింగ్ వాల్స్

విశాఖపట్నం : దొండపర్తి నెహ్రూబజార్, ఎస్సీ కోలనీ సులాభ్ కాంప్లెక్స్ రిటైనింగ్ వాల్ రెండు ఒకేసారి కుప్పకూలిపోయాయి. రెండు గోడలు ఒక్కసారిగా గెడ్డలో కుప్పకూలిపోయింది అని స్థానికులు బెంబేలెత్తిపోయారు. నెహ్రూబజార్ చేపల విక్రయాదారులు మంగమ్మ, ఎల్లయమ్మ ఇద్దరూ దాదాపు లక్ష రూపాయల సరకు నష్టపోయారని, ఇందులో చెరువు చేపలు, కోనాం చేపలు మరియు ఎండుచేపలు భారీ సంఖ్యలో గెడ్డలో కొట్టుకుపోయాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని జోన్ -3 జీవీఎంసీ కమిషనర్ మరియు అర్బన్ ఎమ్మార్వో దృష్టికి స్థానిక కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి తీసుకుని వెళ్లడంతో అధికారులును పంపించి జరిగిన నష్టం అంచనా వెయిస్తామని, ఫిషరీస్ ఏడి దృష్టికి కూడా తీసుకుని వెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మార్వో చెప్పారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని లెక్కచేయకుండా కార్పొరేటర్ దొండపర్తి ప్రాంతంలో తిరిగి తుఫాను వల్ల కలిగే ఇబ్బందులు త్రాగు నీరు సరఫరా, విద్యుత్తు పునరుద్ధరణ పనులు దగ్గరుండి చేయించి, నీరు సరఫరా కానీ చోట్ల దగ్గరుండి నీటి ట్యాంకర్లు రప్పించి పలు చోట్ల నీటి సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. లక్ష్మీ శివప్రసాద్, మజ్జి కోటేశ్వరరావు, పాలికల బాబీ ,గుర్రాచారి, గంగరాజు, శంకర రెడ్డి, వెంకన్న, ఆశిష్, టి.వి.రెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### వరద ప్రవాహాన్ని పరిశీలించిన తహశీల్దార్



మాకవరపాలెం : గులాబ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. పలు చోట్ల పంట పొలాలకు నష్టం జరిగింది. మాకవరపాలెం మండలంలో వర్షాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు తహసిల్దార్ రాణీఅమ్మాజీ మండలంలో పర్యటించారు. తూటిపాల గ్రామంలో వంతెన పైనుంచి పొంగిపొర్లుతున్న గెడ్డను పరిశీలించారు. అలాగే ముంపుకు గురైన పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

### గులాబీ తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు

## ప్రభుత్వం ఆదుకోవాలి

### యస్సీ యస్టీ కమిషన్ సభ్యులు సీవేరి అబ్రహం



అనంతగిరి : అనంతగిరి మండలంలో గులాబ్ తుపాను కారణంగా నష్టపోయిన కొండిబ పంచాయతీ తోకవలస గ్రామా జర్ర బలరామ్ చొడీ పంట నష్టం ను పరిశీలిస్తున రాష్ట్ర యస్సీ యస్టీ సభ్యులు సివేరి అభ్రహం గారు తుపాను కారణంగా నష్టపోయిన పంట పొల్లలు రోడ్లు,ఇల్లులు,కుటుంబీకులకు తక్షణమే ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు ఉపాధ్యక్షుడు సమర్డి దొన్ను ప్రధాన కార్యదర్శి ఆనంద్ జిల్లా కార్య వర్గ సభ్యులు జోగులు రెహామోన్ గారు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ లో చెత్త తొలగింపు



భీమునిపట్నం : స్థానిక బీచ్ లో తుఫాన్ కారణముగా చెత్త పేరుకు పోవడంతో జీ వి ఎం సి. భీమిలి జోన్ జోనల్ కమీషనర్ ఎస్ వి రమణ ఆదేశాలు మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు ప్రొక్లైన్ తో చెత్తను తీయించారు.

### అమెజాన్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ పై దృష్టి

విశాఖపట్నం: సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, ఈ కామర్స్ వల్ల తమ వ్యాపార వృద్ధి చెందాయని 98 శాతం సర్వేలో తెలిందని అమెజాన్ ఇండియా సెల్లింగ్ పార్టనర్ సర్వీసెస్ డైరెక్టర్ సుమిత్ సహాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. అమెజాన్ సెల్లర్స్ పెట్టుబడులు 21 నగరాల్లో పరిశీలన నియమకాలు, శిక్షణ, మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. రాబోయే పండుగ సీజన్ లో అమెజాన్ ఇండియా మార్కెట్లో అమ్మకాలు చేసే చిన్న, మధ్య తరహా వ్యాపారులకు ఎస్ఎంబీలు ఎలాంటి అంచనాలు ఉన్నాయో అర్థం చేసుకునేందుకు చేసిన పరిశోధన వివరాలను అమెజాన్ ఇండియా వెల్లడించింది. అమెజాన్ డాట్ ఇన్లో నమోదైన దాదాపు 2 వేల మంది వ్యాపారులతో ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 9 మధ్య ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపారు.

### 35వవార్డులో సోడియం హైపో క్లోరైట్ ద్రావణం పిచికారీ

విశాఖపట్నం : 35 వవార్డు పూర్ణా మార్కెట్ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం ప్రసాద్ గార్డెన్స్ పండ వీధి వేలం పేట కళ్ళు పాకలు ప్రాంతాల్లో గులాబ్ తుపాను వర్షం కారణంగా ముంపునకు గురైన ఇళ్లు లో దోమల బెడద ఇబ్బందుల పాలవుతున్నారు ఎదుర్కొంటున్నారని వారి ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని వెంటనే ముంపునకు గురైన ప్రాంతాల్లో 35 వ వార్డు మొత్తం సోడియం హైపోక్లోరైట్ ద్రావణం పిచికారి దగ్గర ఉండి మరీ చేయించారు ముంపు కు గురైన ప్రాంతాల్లో సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జీవియంసి అధికారులకు ఆదేశించారు. జివియంసి 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ప్రజలు ఎదుర్కొంటున్న వర్షం నీరు సమస్య ఇబ్బందులను గుర్తించి పరిష్కారం చేశారు.

## అక్రమ మద్యం స్వాధీనం ఒకరు అరెస్టు

అచ్యుతాపురం : అక్రమ మద్యం కలిగిన వ్యక్తిని అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు . ఆదివారం తమకు అందిన సమాచారం మేరకు దోసూరు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తంతడి గ్రామానికి చెందిన దొడ్డి సూరిబాబు నుండి 32 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండుకు తరలించునట్లు ఎస్ఐ తెలిపారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

## - సీపీఐ మండల కార్యదర్శి గరికిన రాజు డిమాండ్



దేవరాపల్లి : తుపాన్ ప్రభావం కారణంగా మండలంలో అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మండల సీపీఐ కార్యదర్శి గరికిన రాజు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండల కేంద్రం దేవరాపల్లితో పాటు పలు గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విజృంభిస్తుందని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస అవసరాలకు సరిపడా నాణ్యమైన మందులను ఉంచేలా అధికారులు చూడాలని, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల సంఖ్య పెంచి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలోనూ డెంగ్యూ, మలేరియా విష జ్వరాలు తీవ్రంగా ఉన్నాయని మారుమూల ప్రాంతంలో కనీస అవసరాలకు సరిపడా మందులు ఉంచాలని రెక్కాడితే తప్ప డొక్క నిండని ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్స్ వైపు చూస్తున్నారని లక్షల రూపాయలు పోసిన ఫలితాలు ఉండటం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి నాణ్యమైన మందులు పీహెచ్‌సి లో ఉండేలా చూడాలని కోరారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా పంచాయతీ కార్య దర్శులకు సర్పంచులకు ప్రభుత్వం తెలియజేయాలని రెండు రోజులుగా గులాబ్ తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాల వలన రైతులు పంటలు నాశనం అయి పోయాయని అప్పుల్లో కూరుకుపోయారని ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. శివ, ఎస్. చిన్ని పాల్గొన్నారు.

# వర్షాల వలన కొట్టుకుపోయిన కల్వర్టులు బ్రిడ్జిలు మరమ్మత్తులు పూర్తి చేయాలి

## పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి



పాడేరు : ఏజెన్సీలోని 11 మండలాల్లో గత రెండు రోజులుగా గులాబ్ తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాల వలన కొట్టుకుపోయిన కల్వర్టులు బ్రిడ్జిలు మరమ్మత్తులు పూర్తి చేయాలని పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం గుత్తులపుట్టు గ్రామంలో రోడ్డు కొట్టుకుపోయిన కల్వర్టు ను ఆమె ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి తో కలసి పరిశీలించారు. ఏజెన్సీలో రోడ్లు బాగా కొట్టుకుపోయాయని వాటి మరమ్మతులను చేయించాలని పీఓ గారికి సూచించారు. ఈ పర్యటనలో పాల్గొన్న పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గులాబ్ తుఫాన్ కారణంగా పాడైపోయిన రోడ్లు కల్వర్టులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్&బి బాలసుందర్ బాబుని ఆదేశించారు. ముందుగా ఏమండలాలలో ఎన్ని కల్వర్టు దెబ్బతిన్నాయో తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆర్%డ% బి అధికారులను ఆదేశించారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలలో తుఫాను కారణంగా అనేక చెట్లు పడిపోయాయని వాటిని కూడా తక్షణమే తొలగించాలని ఆయన తెలిపారు. తుఫాన్ కారణంగా ఎవరైనా ఇల్లు కోల్పోయిన ఎట్టైనా వారి వివరాలను కూడా తెలపాలని హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ని ఆదేశించారు. పాడేరు మండలం గుత్తుల పుట్టు, కోడిగుడ్ల గ్రామాలలో పీఓ సందర్శించారు. కోడిగుడ్ల గ్రామం లో కల్వర్టు బాగా దెబ్బతిందని బ్రిడ్జి కట్టుటకు ఎంత నిధులు అవసరమో ప్రతిపాదనలను తమకు సమర్పించాలని ఇఇ ట్రైబల్ వెల్ఫేర్ ను ఆదేశించారు. అనంతరం హుకుంపేట మండలం అడ్డుమండ గ్రామాల్లో పర్యటించిన ప్రాజెక్ట్ అధికారి పోయిన కల్వర్టు లను చూసి మరమ్మత్తు చేయించాలని కోడిగుడ్ల గ్రామంలో తుఫాను కారణంగా పూర్తిగా బ్రిడ్జి కొట్టుకు పోవడం పై క్రొత్త బ్రిడ్జి కట్టుటకు ప్రతిపాదనలు తక్షణమే తమకు పంపించవలసినదిగా ఇఇ ట్రైబల్ వెల్ఫేర్ ను ఆదేశించారు.

ఈ పర్యటనలో ఇఇ ట్రైబల్ వెల్ఫేర్ కుమార్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ విజయ్ కుమార్ ,డిఇ ట్రైబల్ వెల్ఫేర్ అనుదీప్, ఆర్&బి ఇఇ బాలసుందర బాబు,మినుములూరు సర్పంచ్ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బి రోడ్డు నందు ప్రయాణికులకు అంతరాయాలు కలవకుండా చూడండి

## పంచాయతీ సెక్రెటరీలకు, వీఆర్వోలు కు ఉత్తర్వులు జారీ చేసిన స్థానిక తహసిల్దార్ వెంకట వరప్రసాద్

అనంతగిరి : అనంతగిరి మండలం లో కురుస్తున్న భారీ వర్షాలు పడుతున్న కారణంగా కార్యదర్శులకు గ్రామ రెవెన్యూ అధికారులకు ఆర్ అండ్ బి రోడ్డు నందు ప్రయాణికులకు అంతరాయాలు కలవకుండా చూడవలసిన బాధ్యత తీసుకోవాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేయుట జరిగినది జిల్లా కలెక్టర్ విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఎ పాడేరు వారి ఆదేశాల మేరకు గులాబ్ సైక్లోన్ ఏర్పడుట వలన విశాఖపట్నం జిల్లా పాడేరు డివిజన్ లో అనంతగిరి మండలం నందు గల కాశీపట్నం,

సెక్రెటరీ. వై రామస్వామి. మొబైల్ నెంబర్.6305177129. వి ఆర్ ఓ వి మానవతి. సెల్ నెంబర్.7382253193

చిలకల గెడ్డ, సెక్రటరీ పి వరలక్ష్మి సెల్ నెంబర్ 8500490894. వీఆర్వో పి.శంకర్రావు,, సెల్ నంబర్9441413552.

కొత్తూరు, సెక్రటరీ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, నెంబర్ 7382437139, వీఆర్వో సెల్ నంబర్8330927782. కొండిబా, దామోదర్ రావు సెక్రటరీ సెల్ నంబర్, 8332948772

వి ఆర్ వో వి ముసురు, సెల్ నెంబర్9490883101

పంచాయతీ గ్రామ కార్యదర్శులకు గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామ రెవెన్యూ సహాయకుల ఘాట్ రోడ్ లో చెట్లు పడిపోయినా వెంటనే ఆర్/ అండ్/ బి శాఖ పోలీసు శాఖ తో కలిసి వాటిని క్లియర్ చేసి రవాణా కు ఎటువంటి ఆటంకాలు అవరోధాలు జరగకుండా

ఘాట్ రోడ్ లో ఏ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి వాటిని వెంటనే క్లియర్ చేయాలనీ పైన తెలిపిన చిలకల గెడ్డ, కాశీపట్నం, కొత్తూరు, పంచాయతీ గ్రామ కార్యదర్శులకు గ్రామ రెవెన్యూ అధికారులకు మరియు గ్రామ రెవెన్యూ సహాయకులు మీరు 24 గంటలు మీ పంచాయితీలలో ఎటువంటి ఆటంకాలు అవరోధాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదే కావున జాగురులై వ్యవహరించాలి

అట్లు కానీ ఎడల మీపై శాఖ పరమైన చర్యలు గై కొనబడును టీం 24 గంటలు అందుబాటులో ఉండిపని చేయాలి అని నీ తాసిల్దార్ వి వి వరప్రసాద్ పేర్కొన్నారు.

## సంచార జాతుల సంఘం ఆధ్వర్యంలో బొడ్డు కల్యాణ్‌రావు అధ్యక్షతన సమావేశం

విశాఖపట్నం : అంబేద్కర్ భవనంలో ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల సంఘం ఆధ్వర్యంలో బొడ్డు కళ్యాణ్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సందర్భంగా సంచారజాతుల ఆర్థిక సామాజిక విద్య రాజకీయ పరిస్థితుల అధ్యయనం చేస్తూ వీరు జీవన స్థితి మార్పు విద్య ఒకటే మార్గంఅని తెలియజేశారు సంచారజాతుల అభివృద్ధి లో భాగంగా వారి వ్యాపార నిమిత్తం ప్రత్యేకమైన ప్యాకేజీ 10 లక్షలు ప్రకటించాలి కుల ధృవీకరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలి,

# గులాబ్ తుఫాన్ గురించి

# విశాఖపట్నం జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి మరియు ముందస్తు హెచ్చరిక



అనంతగిరి : 1) విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రజలకు.. మండలంలో గులాబీ తుఫాన్ గురించి, విశాఖపట్నం జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి మరియు ముందస్తు హెచ్చరిక

2) తుఫాన్లు బీభత్సం సృష్టిస్తోంది ప్రజలందరూ సాధ్యమైనంతవరకు ఇళ్లలో నుంచి బయటికి రాకుండా ఉండటం చాలా ఉత్తమం.3) వర్ష బీభత్సం వల్ల రోడ్లు తెగిపడి, అలాగే విద్యుత్ వైర్లు కరెంటు స్తంభాలు విరిగిపడి అలాగే కాలువలు పొంగి పొర్లి చాలా విపరీతమైన నీటితో కూడిన ప్రవాహం వస్తున్నందున ప్రజలకు , ఆ ప్రవాహాన్ని చూద్దామని ఆతృతతో వెళ్లటం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉన్నది కాబట్టి ఎవరు కూడా నదీ ప్రవాహం దగ్గరికి, కాలువలు దగ్గరికి ఎట్టిపరిస్థితుల్లో వెల్లరాదు.4) ముఖ్యంగా చిన్న పిల్లల్ని ఎట్టి పరిస్థితిలో ఇంట్లో నుంచి బయటకు పంపరాదు.

5) వీలైనంత వరకు అత్యవసర పరిస్థితి అయితే తప్ప, ప్రయాణాలు చేయరాదు.

6) గ్రామ సర్పంచులు ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు మీకు ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నందున, వారు చెప్పే సూచనలు కచ్చితంగా పాటించవలెను.

7) విశాఖపట్నం జిల్లా పోలీసు వారు ముందస్తు జాగ్రత్త చర్యగా, గజ ఈతగాళ్లను మరియు సంబంధిత అధికారులతో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తగిన సమాచారాన్ని అందించడం జరుగుతుంది. 8) నదులు ఏరులు వాగులు కాలువలో ఎక్కువగా వరద ఉధృతి ఉన్నందున, ప్రజలు గాని ,పిల్లల గాని ఆతృతగా వెల్లి చూద్దామనే భావన ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదు. 9) గ్రామ సర్పంచులు మరియు గ్రామ పంచాయతీ బోర్డు సిబ్బంది అధికారులు ఊరిలో టాంటాం వేయించి ప్రజలను ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ ఉండాలి. 10) మీకు ఏ సహాయం కావాలన్నా ఈ క్రింద తెలుపబడిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తే, వెంటనే మీకు తగిన సహాయ సహకారాలు పోలీసుశాఖ అందిస్తుంది.

11) ముఖ్యంగా అరకు ఘాట్రోడ్లో చెట్లు విరిగి పడుతున్నాయి మరియు %బ%19 నుంచి పడుతున్నందున వీలైనంతవరకు ప్రయాణాలలో తుఫాను తగ్గేంతవరకు వాయిదా వేసుకోవాల్సిన పోలీస్ శాఖ సూచిస్తుంది.

## గులాబ్ తుఫానులో

# ఇండ్లను కోల్పోయిన పేదలను ఆదుకోవాలి



భీమునిపట్నం : గులాబ్ తుఫాను కారణంగా భీమిలి జోన్ 3వ వార్డులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆయా గ్రామాలలో పర్యటించి గ్రామస్తులను కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భీమిలి ఎగువపేట గ్రామానికి చెందిన పీరుపిల్లి మునలయ్య, అల్లిపిల్లి సత్యం కి సంబంధించిన 2 పెంకుటిల్లు పూర్తిగా కూలిపోవడం జరిగింది బాధిత కుటుంబాలతో గంటా నూకరాజు మాట్లాడుతూ గులాబ్ తుఫాను కారణంగా పూర్తిగా నేలమట్టం అయిన పీరుపిల్లి మునలయ్య, అల్లిపిల్లి సత్యం ఇళ్ళ విషయమై భీమిలి తహశీల్దార్ దృష్టికి తీసుకొని వెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. నష్టాన్ని అంచనా వేసి పూర్తిస్థాయి నివేదికను పై అధికారులకు తెలియజేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని నూకరాజు కోరారు.

## పారిశ్రామిక ప్రాంతంలో

# ఎమ్మెల్యే గణబాబు సుడిగాలి పర్యటన



ములగాడ : ఆదివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పశ్చిమ నియోజకవర్గంలో దెబ్బతిన్న పారిశ్రామిక ప్రాంతంలోని 7వార్డ్ లలో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మంగళవారం పరిశీలించారు. మల్కాపురం ఏరియా లోని చింతలోవ, కాకరలోవ, దుర్గానగర్, మల్కాపురం, శ్రీహరిపురం మొదలగు 7వవార్డు లలో వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతల్లో పర్యటించి ప్రజల బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వం వారికి తక్షణమే సహాయం అందించాలని, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజలు అప్రమత్తం గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జోజి బాబు, మజ్జి మాలినాయుడు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సింగనబంధలో పర్యటించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : భీమిలి మండలం సింగనబంధ గ్రామ పంచాయతీ లో రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పర్యటించారు.గులాబ్ తుపాన్ కారణముగా సింగనబంధ రెవిన్యూ గ్రామపరిధిలో సుమారు 145 ఎకరాలు వరిపంట నీట మునిగిపోయాయి అలాగే మొక్కజొన్న 16 ఎకరాలు నీట మునినిగిపోయినది. మంత్రి ప్రత్యక్షంగా నీటమునిగిన పంటలను. పరిశీలించి వ్యవసాయ అధికారులుకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందిచేందుకు చర్యలు చేపట్టవలసినదిగా అధికారులను మంత్రి అదేశించారు ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పశు గణాభివృద్ధి సంగం ఛైర్మెన్ ,భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు ఎంపీపీ వాసురాజు సింగనబంధ సర్పంచ్ గాడు వెంకట నారాయణ వైఎస్సార్సీపీ నాయకులు గుడ్డాల ఎల్లయ్య, గాడు శ్రీను ,గాడు తాతినాయుడు ,నీలాపు సూర్యనారాయణ మరియు సర్పంచులు, ఎంపీటీసీ లు అధికారులు పాల్గొన్నారు.

# గులాబ్ తుఫాన్ ప్రాంతంలో పర్యటించిన అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల అధికారులు



అనంతగిరి : అనంతగిరి మండలంలో గులాబీ తుఫాన్ కారణంగా నష్టపోయిన భీంపోలు గుమ్మకోట, గరుగుబిల్లి పంచాయతీ గ్రామ ప్రజలందరికీ పరామర్శించటానికి అనంతగిరి ఎంపీపీ శెట్టి. నీలవేణి గారు వచ్చి గ్రామ ప్రజలందరికీ కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. భీమవరం బ్రిడ్జి పనులు ఆగిపోయి ఉండటం చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు.

వర్షాకాలంలో గ్రామాలలో ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కలుగయితున్న కారణాలు తెలుసుకున్నారు. ఈ బ్రిడ్జి పనులు త్వరగ జరగాలని పై అధికారులకు తెలియపరుస్తామని చెప్పటం జరిగింది. గుమ్మకోట ఏపీఆర్ పాఠశాల ను సందర్శించి విద్యార్థుల యెక్క సమస్యలు తెలుసుకున్నారు. భీమవరం పీ.హె.చ్ లో స్టాఫ్ తో మాట్లాడి తుఫాన్ కారణంగా మరింత అత్యవసర సేవలు అందించాలని సూచించడం జరిగింది. స్థానిక సర్పంచ్ పాగి.అప్పారావు, ఎంపీటీసీ తవిటినాయుడు, భీంపోలు ఎంపీటీసీ అశోక్, అనంతగిరి ఎంపీడీఓ ఎమ్ఈఓ ,వెంకట్రావు, ఏఈఈ మాణిక్యం , వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# 30న ఉక్కు కర్మాగారం దిగ్బంధం

గాజువాక : కార్మిక వర్గ పోరాటాలను పరిగణలోకి తీసుకోకుండా ఉక్కు విక్రయానికి ట్రాన్సక్షన్ లీగల్ అడ్వైజర్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 30వ తేదీన ప్లాంటును దిగ్బంధిస్తామని ఉక్కు పోరాట కమిటీ కన్వీనర్ అయోధ్య రామ్ హెచ్చరించారు. నిరంకుశ వైఖరి విస్మరించుకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదు అని అన్నారు.

# నష్ట పోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం



శ్రీకాకుళం : గులాబ్ తుఫాను లో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు బుధవారం తుఫాను లో నష్టపోయిన పొందూరు మండలంలోని రెడ్డి పేట, దల్లి పేట, బానాం, చిన కొంచాడ, రెల్లిగెడ్డ లను పరిశీలించారు. గులాబ్ తుఫానుకు బొప్పాయి, అరటి, మొక్క జొన్న తదితర ఉద్యాన పంటలు బాగా నష్టపోయాయని తెలిపారు. ఉద్యాన పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ఆయన చెప్పారు. నష్టపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి నివేదిస్తామని ఆయన వివరించారు. నష్ట పోయిన రైతులకు సముచిత పరిహారం అందించుటకు కృషి చేస్తామని అన్నారు. బొప్పాయి కిలో ధర రూ.17 ఉండగా, ప్రస్తుతం రూ.3 నుండి 6 ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు దీనమైన పరిస్థితికి చేరుకున్నారని ఆయన చెప్పారు. అధికార బృందాలు జిల్లాలో పర్యటించి ప్రతి రైతు నష్టపోయిన పంట వివరాలను, ఇతర ఆస్తులు వివరాలు నమోదు చేస్తారని ఆయన వివరించారు. ఈ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని వాస్తవ వివరాలు అందించాలని ఆయన పేర్కొన్నారు. మానవ తప్పిదాల వల్ల నష్ట పరిహారం అందడంలో సమస్య ఉండరాదని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందని, అన్యాయం ఎక్కడా జరగరాదని స్పీకర్ వివరించారు. సర్వే పక్కాగా జరగాలని ఆయన ఆదేశించారు. రైతులు కష్టాల్లో ఉన్నారని ఆ సమయంలోనే వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని, వారి వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. నారాయణపురం ప్రాంతంలో వరి నీట మునిగి ఉందని వివరించారు.

**రెల్లి గడ్డ పూర్తి చేస్తాం :**

రెల్లి గడ్డ పనుల్లో నాణ్యత లోపంతో గతంలో చేయడం వలన ప్రస్తుతం రైతులు నష్టోతున్నారని స్పీకర్ సీతారాం అన్నారు. పూర్తిస్థాయిలో నిర్మించి రైతులకు ఇస్తామని అన్నారు. అదేవిధంగా ఎత్తిపోతల పథకాల అవసరం మేరకు గుర్తించి ప్రతిపాదిస్తామని స్పీకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాంతారావు, ఎంపీపీ ఉషారాణి, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె .శ్రీధర్, స్థానిక నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ ఫిల్మ్ మేకర్ పూరీ జగన్నాథ్

- నంబాల రాజేష్, పృథ్వి గుడివాడ ఆధ్వర్యంలో ఘనంగా పూరి జగన్నాథ్ జన్మదిన వేడుకలు

- వృద్ధులకు, వికలాంగులకు ఆహార పొట్లాలు, పండ్లు పంపిణీ

- ముఖ్యఅతిథిగా హాజరైన 14వ వార్డు కార్పొరేటర్ కతారి అనిల్ కుమార్ రాజు



విశాఖపట్నం : సుమారు ఎనిమిది దశాబ్దాల చరిత్ర కలిగిన తెలుగు సినీ చిత్ర పరిశ్రమలో దేశం గర్వించదగ్గ ఫిల్మ్ మేకర్లలో పూరి జగన్నాథ్ ది ప్రత్యేక శైలిలని గ్రేటర్ విశాఖ 14 వ వార్డు కార్పొరేటర్ కతారి అనిల్ కుమార్ రాజు పేర్కొన్నారు. ప్రముఖ సినీ మేకర్, డైనమిక్ డైరెక్టర్, నిర్మాత పూరి జగన్నాథ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విశాఖపట్నం ఉత్తర నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ కుమార్, నర్సీపట్నం సోషల్ మీడియా ఇంచార్జ్ పృద్వి గుడివాడ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేసి అభిమానుల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ పూరి జగన్నాథ్ దర్శకత్వం చేసి నిర్మించిన చిత్రాలు సందేశాత్మకంగా యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని, చలన చిత్రాలలో మంచిని గ్రహించి యువత సమాజానికి పాటుపడాలని అనిల్ కుమార్ రాజు యువతకు పిలుపునిచ్చారు. తెలుగు చిత్రాలతో పాటు హిందీ తదితర భాష చిత్రాలను నిర్మించి దర్శకత్వం వహిస్తున్న పూరి జగన్నాథ్ ప్రతిభ నేటి దర్శకులకు ఆదర్శం అన్నారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'లైగర్ ' చిత్రంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బాక్సింగ్ చాంపియన్ మైక్ టైసన్ ను మొట్టమొదటిసారిగా ఇండియాలో పరిచయం చేస్తున్న ఘనత పూరి పూరి జగన్నాథ్ కే దక్కుతుందన్నారు. ఈ చిత్రం ఘన విజయం సాధించి తెలుగువారి సత్తా విశ్వవ్యాప్తం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో రియల్ వ్యాపారి శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకుడు ప్రేమ్, తిరుపతి రాజు (వాసు),అభి వర్మ, పాండ్రంగి నాయుడు, మరియు పూరి జగన్నాథ్ అభిమానులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులకు వికలాంగులకు ఆహార పదార్థాలు, పండ్లు పంపిణీ చేశారు.



# జల దిగ్బంధంలో సాయినగర్ కాలనీ

## బాధితులను పరామర్శించిన అంజిరెడ్డి



పరవాడ : జివిఎమ్ సి 79వ వార్డు దేశపాత్రునిపాలెంలో గల సాయినగర్ కాలనీ నీటి ముంపుకు గురైంది.ఈ విషయం తెలుసుకున్న 79వ వార్డు వైసిపి ఇంచార్జి కాసు అంజిరెడ్డి హుటాహుటన సాయినగర్ కాలనీకి వెళ్ళి బాధితులును పరామర్శించారు. ముంపుకు గల కారణాలును అడిగి తెలుసుకున్నారు. అనంతరము అయన స్థానిక పత్రికావిలేఖర్లుతో మాట్లడుతూ సాయినగర్ కాలనీ నుండి వెళ్ళే సిసిడ్రైనేజ్ ని పవర్ గ్రిడ్ వారు 10 సంవత్సరాల క్రితం నూతన స్విచ్చింగ్ స్టేషన్ నిర్మాణం సందర్భంగా డ్రైనేజ్ ని దారి మళ్ళించడం జయిగింది అన్నారు. మళ్ళించిన డ్రైన్ లో పూడిక మరియు తుప్ప తీగలు తో నిండి నీటి ప్రవహానికిఅడ్డుగా ఉండటము వలన హ పైగా డ్రైన్ వెళ్ళే దారిలో పవర్ గ్రిడ్ వారు మెస్ బిగించి ఉన్నారు అన్నారు.

ఉకారణాలు వలనే ప్రతీసారీ ముంపుకు గురవుతుంది అన్నారు. స్థానికశాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలానీ వై యస్ ఆర్ సి పి నాయకులు కాసు అంజిరెడ్డి, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు అద్వర్యంలో సాయినగర్ ప్రజలు కోరుతున్నారు.

# జీవీఎంసీ, సచివాలయ సిబ్బందితో మంత్రి సమీక్ష సమావేశం



భీమునిపట్నం : తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన మెరుగైన చర్యలు తీసుకుని. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గులాబ్ తుఫాను నేపథ్యంలో భీమిలీ నియోజకవర్గ పరిధిలోని నాలుగు వార్డుల్లో తీసుకోవాల్సిన చర్యలపై జీవీఎంసీ, సచివాలయ సిబ్బందితో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.నాలుగు వార్డుల్లో కూడా కరెంటు, తాగునీరు సమస్య లేకుండా చూడాలని. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో షెల్టర్లు ఏర్పాటు చేసి.నిర్వాసితులకు భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు. తాగునీటి సమస్య లేకుండా పంపుల ద్వారా కానీ.ట్యాంకర్ల ద్వారా కానీ సరఫరా చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీటిని మోటార్లుతో తోడం చాలాని అన్నారు. ప్రజల సౌకర్యం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 08933229535 ను అందుబాటులో ఉంచాలని అన్నారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మరో 24 గంటలపాటు ప్రజలు, అధికారులు, సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. స్థానికంగా ఉండే సమస్యలను సచివాలయ సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. స్థానిక నాయకులు సచివాలయాలు సందర్శించాలని.ఇకపై తాను కూడా విధిగా సచివలయాలు సందర్శిస్తానని అన్నారు. నాయకులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలు తీర్చాలని అన్నారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ వెంకటరమణ,. ఎం అర్ ఓ ఈశ్వరరావు, ఇతర అధికారులు, నియోజకవర్గ ఇంచార్జీ ముత్తంశెట్టి మహేష్, 1వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు, సచివాలయ సిబ్బంది వై సి పీ నేతలు, పాల్గొన్నారు.

# గులాబ్ తుపాన్‌తో ముంచెత్తిన మాకవరపాలెం



\- చెరువును తలపిస్తున్న రోడ్డు



\- నీటిలో నిండిపోయిన థియేటర్

మాకవరపాలెం : నర్సీపట్నం విశాఖ ప్రధాన రహదారిపై మాకవరపాలెం మండలం తామరం గ్రామ పరిధిలో శ్రీకన్య థియేటర్ వద్ద ప్రవహించే వరద నీరు చెరువును తలపిస్తోంది. దీంతో ఈ రహదారిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఇళ్లలోకి వరదనీరు చేరడంతో ప్రజలు పలు అవస్థలు పడుతున్నారు. పైడిపాల కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. తామరం శ్రీకన్య సినిమా హాల్ పరిసర ప్రాంతం మొత్తం గులాబ్ తుఫాన్ వలన గత రెండు రోజులుగా పడిన భారీ వర్షాలకు మునిగిపోయింది. సుమారు 5 అడుగుల లోతు నీరు చేరిపోవడంతో స్థానికులు అనేక ఇబ్బందులు పడ్డారు.

# నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధపటం యానాదయ్య ఆధ్వర్యంలో జిల్లా సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవటం యానాదయ్య ప్రతిపాదించే విధంగా మంగళవారం సంగం ఆఫీస్ జ్యోతి నగర్ ఎన్ హెచ్ -5 మరిపాలెం నందు విశాఖ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా మూడు సంవత్సరాల కాలపరిమితి అయినా సందర్భంగా స్వచ్ఛందంగా కమిటీని రద్దు చేయడం జరిగినది మరల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అర్బన్ విశాఖ నాయి బ్రాహ్మణ జోనల్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా మండల అధ్యక్ష కార్యదర్శులు అనుమతితో యానాదయ్య సూచన మేరకు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ రాష్ట్ర యువజన అధ్యక్షులు వెంపటాపు నూకరాజు జిల్లా అధ్యక్షునిగా నరవ పైడిరాజు గారిని విశాఖ అర్బన్ అధ్యక్షునిగా ఆతవ సుబ్బారావు గారిని ప్రతిపాదించగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆరిపాక పెంటారావు గారు ఏకగ్రీవంగా తీర్మానించారు తీర్మానానికి అందరు సభ్యులు ఆమోదం తెలిపారు ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ మాజీ అధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు మాజీ ప్రధాన కార్యదర్శి గనిరెడ్డి సన్యాసిరావు రాష్ట్ర కార్యదర్శి దేవగుప్త రమేష్ , కుదిరేలా వెంకట్రావు, సీనియర్ నాయకులు మల్లువలస జగదీశ్వరరావు, జంప సత్యం, వీరేశ్వర త్రినాథ్, కోడూరు గణపతిరావు, గోవాడ సురేష్ కుమార్ ,తగరంపూడి నర్సింగరావు పతివాడ రామకృష్ణ, ఉప్పలపు మూర్తి, కొడమంచిలి భాస్కర్ సత్యనారాయణ, వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు జోనల్ అధ్యక్షులు కార్యదర్శులు అత్యధికంగా పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ను కలిసిన మాస్టర్ గంధం భువన్ జై

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మాస్టర్ గంధం భువన్ జై తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. గంధం భువన్ జై ఇటీవల యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం ఎల్బ్రస్ మౌంట్‌ను ప్రపంచంలోనే అతి పిన్న వయసులో(8 సంవత్సరాల 3 నెలలు) అధిరోహించిన బాలుడిగా రికార్డు సృష్టించాడు. భువన్ జై ప్రతిభను సీఎం వైఎస్ జగన్ ప్రత్యేకంగా అభినందించారు. మైనార్టీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి గంధం చంద్రుడు తనయుడు మాస్టర్ గంధం భువన్ జై. భువన్ జైతో అతని తండ్రి గంధం చంద్రుడు, కోచ్ శంకరయ్య, రెవెన్యూ, పర్యాటక, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఉన్నారు.



## గుర్రం జాషువాకు సీఎం వైఎస్ జగన్ నివాళులు

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఘన నివాళు లర్పించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. "తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేసిన కవి గుర్రం జాషువా గారు. అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పాటుబడిన నవయుగ కవి చక్రవర్తి ఆయన. తెలుగు వారికి ఎన్నో ఆణిముత్యాల్లాంటి రచనలను అందించిన జాషువా గారి జయంతి సందర్భంగా ఘన నివాళి" అని సీఎం జగన్ పేర్కొన్నారు. తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేసిన కవి గుర్రం జాషువా గారు. అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పాటుబడిన నవయుగ కవి చక్రవర్తి ఆయన. తెలుగు వారికి ఎన్నో ఆణిముత్యాల్లాంటి రచనలను అందించిన జాషువా గారి జయంతి సందర్భంగా ఘన నివాళి.

# పంచగ్రామాల సమస్య పరిష్కారానికే సింహాచల దేవస్థాన భూముల సమగ్ర సర్వే

- గులాబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ
- దేశంలో 75.84% రొయ్యల ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే
- ఉద్యానవన హబ్ గా ఆంధ్రప్రదేశ్, 162.55 కోట్ల రూపాయలతో మౌళిక సదుపాయాలు
- విశాఖపట్నానికి చెందిన సివిల్స్ ర్యాంకర్ ఎం.లక్ష్మీ సౌజన్యకు అభినందనలు

### ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : ఏళ్ళుతరబడి ఎదురుచూస్తున్న పంచగ్రామాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఈ మేరకు సింహాచల దేవస్థాన భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిసిఎల్ఏ ను ఆదేశించారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజలు గుర్తించాలని కోరారు. కోర్టు కేసులు త్వరగా తేల్చి పంచగ్రామాల సమస్య పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత అంశమని అన్నారు. గులాబ్ తుఫాన్ పై జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులకు ముఖ్యమంత్రి అప్రమత్తం చేసారని, తుఫాన్ అనంతరం చేపడుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు అధికారులకు దిశానిర్దేశాలు చేస్తున్నారని అన్నారు. వర్షం తగ్గుముఖం పట్టగానే యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారని అన్నారు. తుపాను ప్రభావంతో మరణించిన వారి కుటుంబ సబ్యులకు 5 లక్షల రూపాయలు, సహాయ శిభిరాల నుండి తిరిగి వెళ్ళేటప్పుడు ప్రతి కుటుంబానికీ వెయ్యి రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆధేశించారని అన్నారు. సహాయక శిభిరాల్లో నాణ్యమైన ఆహారం, సురక్షిత మంచినీరు, వైద్యం అందించారని గుర్తు చేసారు. దేశం మెత్తం మీద జరుగుతున్న రొయ్యల ఉత్పత్తిలో 75.84% ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే జరుగుతుందని 2020-21సంవత్సరంలో దేశవ్యాప్తంగా 843633 టన్నులు రొయ్యలు ఉత్పత్తి కాగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 63894 టన్నులు ఉత్పత్తి జరిగిందని అన్నారు. రాష్ట్రంలో రొయ్యల ఉత్పత్తి 2019 తో పోల్చుకుంటే 24.91% వృద్ధి చెందిందని అన్నారు. రాష్ట్రాన్ని ఉద్యానవన హబ్ గా తీర్చిదిద్దేందుకు జగన్ గారి ప్రబుత్వం కృషి చేస్తుందని ఈ మేరకు సమీకృత ఉద్యానవన అభివృద్ధి పథకం క్రింద పడ్లు, కూరగాయల సాగు విస్తరించాలని నిర్ణయించిందని అన్నారు. కొత్తగా 17208 హెక్టార్లలో పండ్లు, కూరగాయలు సాగుచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈ మేరకు మౌళిన సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఈ ఏడాది 162.55 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని అన్నారు.

ఇటీవల విడుదలైన యూపిఎస్సి ఫలిలాల్లో విశాఖపట్నానికి చెందిన ఎం లక్ష్మీ సౌజన్య 127 వ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా ఆమెకు అభినందనలు తెలియజేసి భవిష్యత్ మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు. జమ్ము & కాశ్మీర్ లో టన్నల్ నిర్మాణం ద్వారా జమ్ము & కాశ్మీర్ మరియు లఢక్ ప్రాంతాల మధ్య అన్ని సీజన్లలో కనెక్టివిటీ ఉంటుందని తద్వారా టూరిజం మరియు ఇతర రంగాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

దేశ భక్తుడు, స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ పుట్టిన రోజు సందర్బంగా ఆయనకు నివాళి అర్పించారు. ఈ సందర్బంగా చేసిన ట్వీట్ లో ఆయన త్యాగం దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు.

# గులాబ్ తుపాన్‌లో క్షతగాత్రులను పరామర్శించి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ

- అభాగ్యులకు నేనున్నానంటూ.. సమస్యల పరిష్కారానికి తీవ్ర కృషి
- విపత్తు వేళ ప్రజలకు అందుబాటులో లేని స్థానిక ఎమ్మెల్యే అధీప్‌రాజు
- జల దిగ్బంధంలో చింతల అగ్రహారం గ్రామం
- రాత్రి నుంచి బయటకు రాలేని పరిస్థితి... ఇళ్లలోనే గ్రామస్తులు
- రైల్వే అండర్ పాతవే లో 20 అడుగుల నీరు
- రైల్వే డి.ఆర్.ఎం కు ఫోన్ చేసిన మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ







పెందుర్తి : గులాబ్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో విశాఖ నగరంతో పాటు రూరల్ ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇందులో భాగంగా పెందుర్తి నియోజకవర్గం లోని చింతల అగ్రహారం గ్రామం చుట్టూ వరద ముంపు నీరు చుట్టుముట్టింది. గ్రామం చుట్టూ వైపు మేఘాద్రి రిజర్వాయరు, మరోవైపు రైల్వే ట్రాక్ వుండడంతో వరద నీరు బయటకు వెళ్లకుండా గ్రామాన్ని ముంచి వేసే పరిస్థితిని గుర్తించిన పెందుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకుడు గండి బాబ్జి సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. జలదిగ్బంధంలో ఉన్న బాధిత గ్రామస్తులకు నేనున్నానంటూ భరోసా కల్పించి సమస్యను రైల్వే అధికారులతో మాట్లాడారు. మండలంలోని చింతలగ్రహారంలో రైల్వే అండర్ పాత్ బ్రిడ్జ్ వర్షం కారణంగా 20 అడుగుల నీరు చేరడంతో గ్రామస్తులు జల దిగ్బంధం అయ్యారు. సమాచారం అందుకున్న తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి హుటాహుటిన గ్రామానికి చేరుకొని గ్రామస్తులను పరామర్శించారు. సంబంధిత రైల్వే అధికారులకు ఫోన్ చేసి అండర్ పాత్ వే సమస్యను పరిష్కరించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ విషయమై స్థానిక ప్రజలు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో లేకుండా గైర్హాజరు కావడం కొస మెరుపు. స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని ప్రజలు లబోదిబోమంటున్నరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎవరికీ ఎటువంటి సహాయ చర్యలు కావాలన్నా తమను సంప్రదించాలంటూ సంబంధం లేని వ్యక్తుల ఫోన్ నెంబర్లు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం తగడంటున్నా నియోజకవర్గ ప్రజలు.

## పదవులు కాదు.. ప్రజా సేవే ముఖ్యం



గండి బాబ్జి మీడియా తో మాట్లాడుతూ గులాబ్ తుఫాన్ కారణంగా నిన్న రాత్రి కురిసిన వర్షాల ప్రభావం వలన కుండపోతగా కురుస్తున్న వర్షపు నీరు నిల్వ ఉండి పోవ డంతో గ్రామస్తులు బయటకు రాలేని పరిస్థితుల్లో ఇళ్ళల్లోనే ఉండు పోయారు అన్నారు . గ్రామానికి ఉన్న రైల్వే అండర్ పాత్ వే లో 20 అడుగులు మేర నీటి నిల్వ ఉండి పోయిందని మాజీ శాసనసభ్యులు గండి బాబ్జీ తెలిపారు. వెంటనే స్పందించిన గండి బాబ్జి రైల్వే డి ఆర్ ఎం కు ఫోన్ చేసి అక్కడ పరిస్థితిని వివరించి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని బాబ్జీకి హామీ ఇచ్చారు. ఈయన చేసే సేవల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# స్వామివారి సేవలో చొక్కాకుల



విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు, పరమహంస పరివ్రాజకులు, జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు మరియు పీఠం ఉత్తరాదికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వార్లను మంగళవారం శారదా పీఠంలో భక్తి పూర్వకంగా దర్శించుకుని స్వామివారి దివ్యా ఆశీస్సులు తీసుకున్న విశాఖపట్నం- కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ ఛైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకట రావు, అంతకాపల్లి ఎంపిటీసీ చొక్కాకుల గోవింద మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం లీగల్ సెల్ అధ్యక్షులు కరణం కృష్ణ స్వామి వారి ఆశీస్సులు తీసుకొన్న అనంతరం పీఠ ప్రాంగణంలో గల దేవతామూర్తులను దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు.



మహాస్వామి వారి ఆశీస్సులు అందుకుంటున్న అంతకాపల్లి ఎంపిటీసీ చొక్కాకుల గోవింద



విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు, పరమహంస పరివ్రాజకులు, జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు మరియు పీఠం ఉత్తరాదికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వార్లను మంగళవారం శారదా పీఠం లో భక్తి పూర్వకంగా దర్శించుకుని స్వామివారి దివ్యా ఆసిస్సులు తీసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట రావు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం లీగల్ సెల్ అధ్యక్షులు కరణం కృష్ణ స్వామి వారి ఆశీస్సులు తీసుకొన్న అనంతరం పీఠ ప్రాంగణంలో గల దేవతామూర్తులను దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు.

# మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సుడిగాలి పర్యటన



భీమునిపట్నం : గులాబ్ తుఫాను నేపథ్యంలో భీమిలీ నియోజకవర్గం లో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సుడిగాలి పర్యటన, భీమిలీ నియోజక వర్గాల్లోని భారీ వర్షాలకు నీటమునిగి ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు.ఎయిర్ పోర్ట్ సమీపంలోని ఎల్లపువానిపాలెం ప్రాంతంలోని కాలనీలో మంత్రి పర్యటన చేసి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్థానికులకు హామీ. స్థానిక సమస్యలు పరిష్కరించాలని అధికారులకు మంత్రి ఆదేసాలు జారీ చేశారు.వరద కాలువలు,డ్రైనేజ్ లు అక్రమించడం వల్లే వరద ముంపు ఎదురైందని ఆక్రమణలు తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు మంత్రి ఆదేశం పలు అపార్ట్ మెంట్లకు డ్రైనేజ్ అవుట్ లెట్స్ లేకుండానే అనుమతులు ఇచ్చినట్టు భీమిలి నియోజకవర్గంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆనందపురం మండలం ముచ్చర్ల, శిర్లపాలేం కూరగాయలు, వరి, ఉద్యాన పంట పొలాలను పరిశీలించిన మంత్రి పంట నష్టం అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు.

అనంతవరం - గందవరం గ్రామాల మధ్య తెగిన కల్వర్టును పరిశీలించిన మంత్రి తక్షణమే కల్వర్టు ను నిర్మించి రహదారి పునరుద్ధరించాలని మండల ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో అధికారులు నాయుకులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com